ఆలయాభివృద్ధికి కృషి చేయండి



కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌ను కలిసిన ప్రసన్నవెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మోతినగర్ పాండురంగానగర్‌లోని ప్రసన్న వెంకటేశ్వర ఆలయం కమిటీ సభ్యులు గురువారం కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్టు సభ్యులు తెలిపారు. ఆలయాభివృద్ధికి కృషి చేయాలని సూచించినట్టు చెప్పారు. శనివారం ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని బండి రమేష్‌ను ఆహ్వానించారు. అనంతరం కాలనీలో నెలకున్న నీటి సమస్యపై చర్చించారు. పాండురంగానగర్, మోతినగర్ కాలనీల్లో నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, సుధాకర్‌రెడ్డి, ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణరావు, బుచ్చయ్య, నరసింహులు, జనార్ధన్, మల్లికార్జున్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, అనుపమ పాల్గొన్నారు.

రంజాన్ క్యాలెండర్ ఆవిష్కరణ

బాలానగర్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): త్వరలో రానున్న రంజాన్ ఉపవాస దీక్షలు, ప్రార్థనలకు ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి అధికారులకు సూచించారు. గురువారం రంజాన్ పర్వదిన క్యాలెండర్‌ను పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, యాదగిరి, అస్లాం, తరుణ్, పర్వేజ్, అశోక్, ఎజాజ్, బాలరాజు, తమస్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి



సీఐ నర్సింహరాజు

బాలానగర్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల్లో చిన్న పిల్లల కిడ్నాప్ ఘటనలను చూసి తల్లి తండ్రులు చిన్న పిల్లల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహరాజు తల్లి తండ్రులకు సూచించారు. ఇటీవల గుజరాత్‌కు చెందిన ఓ ముఠా (11మంది) పిల్లలను హైదరాబాద్‌లో పిల్లలు లేని తల్లితండ్రులకు విక్రయించేందుకు వచ్చిన ముఠాను పోలీసులు ఛేదించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తాజాగా ఇలాంటి సంఘటన సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా వెలుగు చూసిందని, పోలీసుల అప్రమత్తతతో కేసును ఛేదించగల్గినట్టు ఆయన స్పష్టం చేశారు. బాలానగర్, ఫతేనగర్, రంగారెడ్డినగర్ తదితర పారిశ్రామిక వాడల్లో బతుకు దెరువు కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి నిరుపేదలు ఉన్నారన్నారు. వారంతా తమ పిల్లలను ఇళ్ల వద్ద వదిలి పనుల కోసం వెళ్తుంటారని ఇప్పటి నుంచి పనులకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా పక్కవారికి గానీ బంధువులకు గానీ అప్పగించి వెళ్లాలని సీఐ సూచించారు. బస్టాండ్లు, పార్కులు, సినిమా థియేటర్లు వంటి జనసంచారం ఎక్కువగా ఉండే పబ్లిక్ ప్లేసుల్లో ముఠాలు కాపుకాసి ఒంటరిగా ఉండే చిన్న పిల్లలను టార్గెట్ చేస్తుంటాయని వారిపై కన్నేసి ఉంచాలని హెచ్చరించారు. ముఖ్యంగా జనసంచారం ఎక్కువగా ఉండే పబ్లిక్ ప్లేసుల్లో అపరిచిత వ్యక్తులకు పిల్లలను చూస్తూ ఉండమని అప్పగించవద్దన్నారు. బస్తీలు, స్కూలు, మార్కెట్ పరిసరా లు, బస్టాపులు, ఆలయాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తుంటే వెంట నే 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్ పనులవల్ల శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు గోకుల్ ప్లాట్స్, కేపీహెచ్‌బీ ఆరోఫేజ్, సర్దార్‌పటేల్‌నగర్, భగత్‌సింగ్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

అల్లాపూర్ డివిజన్‌లో..

అల్లాపూర్: అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ రాకేష్ గౌడ్ తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని లైన్ క్లియర్, ఏబీ స్విచ్ ఎరక్షన్ పనుల కారణంగా విద్యుత్ కోత ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 11 కేవీ గాయత్రి నగర్ ఫీడర్ ఎమనేటింగ్ ఫ్రం బోరబండ ఎస్ఎస్ పరిధిలోని వివేకానంద నగర్, పర్వత్‌నగర్, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా పరిసరాల్లో ఉదయం 11 నుంచి అరగంట వరకు, 11 కేవీ వివేకానంద నగర్ ఫీడర్ పరిధిలోని గాయత్రి నగర్, జ్యోతి నగర్, చంద్ర గార్డెన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ ఉండదని రాకేష్ తెలిపారు.

- పర్వత్ నగర్ ఫీడర్ పరిధిలోని పర్వత్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంతం, గవర్నమెంట్ స్కూల్ ఏరియా, జనప్రియ నగర్‌లలో ఉదయం 11నుంచి మధ్యాహ్నం 12:30వరకు విద్యుత్ ఉండదని రాకేష్ తెలిపారు.



బోనాల ఆహ్వానాన్ని పత్రాన్ని శ్రీశైలంగౌడ్‌కు అందజేస్తున్న కమిటీ సభ్యులు

పెద్దమ్మతల్లి బోనాలకు ఆహ్వానం

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ శ్రీశ్రీ పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌కు ఆలయ బోనాల కమిటీ సభ్యులు గురువారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో కలసి ఆహ్వానాన్ని అందజేశారు. కార్యక్రమంలో పెద్దమ్మతల్లి ఆలయ ఫౌండర్ చినంగి వెంకటేశం ముదిరాజ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు తలారి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు చెల్కల లక్ష్మణ్ ముదిరాజ్, కార్యదర్శి దొంతి మహేష్ ముదిరాజ్, సభ్యులు ఎస్.వెంకటేశం, మల్లేష్, ఉప్పరి కృష్ణ, నాగరాజ్, నరేంద్రబాబు పాల్గొన్నారు.

పద్మవ్యూహం.. జగద్గిరిగుట్ట చివరి బస్టాప్

- నడిరోడ్డులో ఆటోల తిష్ట
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు



జగద్గిరిగుట్ట చివరి బస్టాప్‌లో ట్రాఫిక్ సమస్య

జీడిమెట్ల, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. ఇక్కడ అడుగు తీసి అడుగు పెట్టాలంటే నరకం చూడాల్సి వస్తుంది. నడిరోడ్డుపైనే వ్యాపార కేంద్రాలు, వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ఆటోలు నడిరోడ్డుపైన నిలుపుతున్నారు. వీరిని ఎవరైనా ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారు. అలాగే వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సులు మలుపు తిరగాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జగద్గిరిగుట్ట పోలీసులకు ఈ సమస్య పట్టదు. దుకాణదారుల నుంచి నెలవారీ మామూళ్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు ఏమాత్రం దుకాణాలు తొలగించడానికి చర్యలు తీసుకోరు. కనీసం ట్రాఫిక్ నియంత్రణకు కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని జగద్గిరిగుట్టలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఇక.. రయ్ రయ్



భెల్ చౌరస్తాలో పూర్తయిన ఫ్లైఓవర్ బ్రిడ్జి

- ప్రారంభం కానున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు
- తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

చందానగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి 65 బీహెచ్ఈఎల్ చౌరస్తావద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి మార్చి నెలలో ప్రారంభానికి సిద్ధం కాబోతుంది. దీంతో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ప్రస్తుతం సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. దీంతో ఉదయం సాయంత్రం సమయాల్లో పాఠశాలలకు, కార్యాలయాలకు వెళ్లేవారు ఎక్కువగా ఉండడంతో మరింత ట్రాఫిక్ జాం అవుతోంది. సంగారెడ్డి, సదాశివపేట్, పటాన్‌చెరు, నారాయణపేట్, అమీన్‌పూర్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యల్లో రాకపోకలు సాగిస్తుంటారు. అయితే భెల్ చౌరస్తా వద్ద మియాపూర్ నుంచి వచ్చే మెహిదీపట్నం నుంచి వచ్చే వాహనాలు అధికంగా ఉండడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ప్రస్తుతం ఈ చౌరస్తాలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ముగ్గింపు దశకు చేరుకున్నాయి. మార్చి రెండు, మూడు వారాల్లో ప్రారంభానికి సిద్ధం చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి.

బ్రిడ్జి నిర్మాణం ఇలా..

భెల్ చౌరస్తాలో సుమారుగా రూ.170 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు 2022 మార్చి 22న ప్రారంభించారు. 1650 మీటర్ల పొడవు, 24 మీ. వెడల్పుతో ఒకేసారి మూడు వాహనాలు వెళ్లేందుకు బ్రిడ్జి నిర్మించారు. రోడ్డుపైన బీటీరోడ్డు లెన్స్ కూడా వేయడం పూర్తయింది. బ్రిడ్జికి ఇరువైపులా విద్యుత్ సంస్థలను అమర్చి తీగలను కూడా ఏర్పాటు చేశారు.

చేయాల్సిన పనులు..

ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా సర్వీర్ రోడ్డు 24 మీటర్లు నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. పాదచారుల కోసం ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నారు. అంతేకాకుండా రోడ్డు సేఫ్టింగ్, పెయింటింగ్, డైరెక్షన్ బోర్డుల అమరిక తదితర పనులు చేయాల్సి ఉంది. ఈ నిర్మాణ పనులు మరో రెండు వారాల్లో పూర్తవుతాయని అధికారులు అంటున్నారు.

ట్రాఫిక్ సమస్య తీరుతది

గతంలో భెల్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. అరకిలో మీటరు దాటాలంటేనే 30 నిమిషాల సమయం పట్టేది. ఉదయం సాయంత్రం వేళ్లల్లో మరింత సమయం పట్టేది. బ్రిడ్జి పనులు పూర్తయితే ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి.

\- వెనిగళ్ల రాధాకృష్ణ, చందానగర్

సంతోషంగా ఉంది..



రెండు సంవత్సరాల నుంచి ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు రాత్రీ పగలు తేడా లేకుండా చురుకుగా కొనసాగుతున్నాయి. ఏడాది నుంచి తీవ్ర ఇబ్బందులు పడ్డాం. ఒకవైపు ట్రాఫిక్ సమస్య, మరోవైపు దుమ్ముధూళితో సతమతమవుతున్నాం. నిర్మాణ పనులు ముగింపు దశకు రావడంతో ఆనందం కలుగుతుంది.

\- జనార్దన్, చందానగర్

15 రోజుల్లో అన్ని పనులు పూర్తిచేస్తాం



భెల్ చౌరస్తాలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నాణ్యతతోపాటు పనులు చురుకుగా ముందుకు సాగుతున్నాయి. మరో 15 రోజుల్లో అన్ని హంగులతో బ్రిడ్జి తయారవుతుంది.

\- రాధాకృష్ణ, డీఈ జాతీయ రహదారులు

క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే మాధవరం



బౌలింగ్ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): నిత్యం అధికారిక కార్యక్రమాల్లో ఉండే కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం కాసేపు విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ తొమ్మిదోఫేజ్‌లో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్‌ను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించారు. విద్యార్థుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే బౌలింగ్ చేశారు. విద్యార్థులు చదువుతో పాటు ఇష్టమైన క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, గౌరవరపు హనుమంతరావు పాల్గొన్నారు.

నేడు కేపీహెచ్‌బీలో ఎమ్మెల్యే పర్యటన

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటించనున్నారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి నాలుగో ఫేజ్, ఐదో ఫేజ్, మలేషియన్ టౌన్‌షిప్ ప్రాంతాల్లోని పార్కులను సందర్శించనున్నారు. ఉదయం 8.30నుంచి పార్కుల నిర్వహణ, మౌలిక వసతుల కల్పనపై స్థానికులను అడిగి తెలుసుకోనున్నారు. ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, చిన్నారుల ఆడుకునే స్థలాలను పరిశీలించనున్నారు. అక్కడ కల్పించాల్సిన వసతులు, పరికరాలపై అధికారులకు నివేదించనున్నారు.

మార్చి 2న ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిటల్‌లో మార్చి 2 డెర్మటాలజీ, ఈఎన్‌టీ ఫ్రీ క్యాంపు నిర్వహించనున్నట్టు హాస్పిటల్ సీఈవో డా. యోబు ఓ ప్రకటనలో తెలిపారు. చెవి నొప్పి, వినికిడి లోపం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు మూసుకుపోవడం, ముక్కు నుంచి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వాస, అలర్జీలు, మొటిమలు, బొల్లి మచ్చలు, దురదలు, దద్దుర్లు, జుట్టు రాలడం, బట్టతల, చుండ్రు, పెను కొరకడం, గోరు చుట్టు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న వారు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత క్యాంపులో హాజరు కావచ్చన్నారు. వైద్యుల సూచనల మేరకు సీబీపీ, ఏఈసీ, ఐజీఈ, ఎనిమియా ప్రొఫైల్, పీటీఏ, ఈఎంపీ, ఓఏఈ పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. సిటీ స్కాన్ రూ.1000, ఎంఆర్‌ఐ రూ.2000కు చేస్తామని పేర్కొన్నారు.

శివపార్వతుల ఊరేగింపు..



మహా శివరాత్రిని పురస్కరించుకొని కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లోని మల్లికార్జున భ్రమరాంబిక సమేత వరసిద్ధి వినాయక ఆలయంలో గురువారం రాత్రి శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అంతుకు ముందు పుర వీధుల్లో ఊరేగించారు. లింగోద్భావ కార్యక్రమం చేట్టారు. కార్యక్రమంలో అడుసుమల్లి వెంకటేశ్వరరావు, శేఖర్‌రెడ్డి, కోదండ రామయ్య, కల్యాణ వర్మ, బాలు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

\- కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి)

యువత క్రీడల్లో రాణించాలి



విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి సందర్భంగా పూజలు నిర్వహించి జాగరణలో ఉత్సాహంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని కార్పొరేటర్ సతీష్‌గౌడ్ అన్నారు. కార్పొరేటర్ సౌజన్యంతో యువ నాయకుడు ఉదయ్‌ముదిరాజ్ నేతృత్వంలో భగత్‌సింగ్ పార్కులో బుధవారం రాత్రి ఈ పోటీలను నిర్వహించారు. విన్నర్‌గా ఇందిరాగాంధీపురం అక్రం టీం, రన్నర్‌గా నిలిచిన పవన్ టీంలకు కార్పొరేటర్ జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. యువత ప్రతిభను మరింత పెంపొందించుకోవాలని సూచించారు.

'సకాలంలో పన్నులు చెల్లించాలి'

దుండిగల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీలో ఆస్తిపన్ను వసూళ్ల విషయంలో కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా గురువారం అన్ని వార్డుల్లో ఆస్తి పన్ను వసూళ్ల పనితీరును పరిశీలించారు. ప్రధానంగా పెండింగ్ బకాయిలు చెల్లించేవిధంగా నిబంధనలను కఠినతరం చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఆన్ అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ ప్రాపర్టీలు ఏమైనా ఉంటే గుర్తించి, పన్నులు విధించాలని సిబ్బందిని ఆదేశించారు. గృహ యజమానదారులందరూ ఆస్తి పన్నులు చెల్లించి, మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.వ్యాపార సముదాయాలు, కిరాణా షాపులు, హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వారు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో రెవెన్యూ ఆఫీసర్ ప్రభాకర్, బిల్లు కలెక్టర్ ఉన్నారు.



ఎస్ఎల్‌బీనగర్ బాలయ్య హోటల్ వద్ద ప్రమాదకర మూలమలుపుతోపాటు రోడ్డుపై ఉన్న స్తంభం



దేవేందర్‌నగర్ నుంచి గాజులరామారంకు వెళ్లే దారిలో ప్రమాదకర మూల మలుపు

మూల మలుపులు..
పొంచి ఉన్న ప్రమాదం

రోడ్ల మధ్యనే విద్యుత్ స్తంభాలు

చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫలం



గాజులరామారం నుంచి షాపూర్‌నగర్ రోడ్డులో ప్రమాదకరంగా స్తంభం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్ల మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై విద్యుత్ స్తంభాలు వాహనదారులను ప్రమాదాలకు పిలుస్తున్నట్లుగా ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న జనాభాకు అనుగుణంగా వేసిన రోడ్లు ప్రస్తుతం సరిపోకపోవడంతో ఇక్కడ నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు కారణం మూల మలుపులు, ఎత్తు పల్లాల రోడ్లు, రోడ్లపై ఉన్న గుంతలు, విద్యుత్ స్తంభాలే అని చెప్పుకోవచ్చు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేసే అధికారులు నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

పరిష్కారం చూపాలి



గాజులరామారం నుంచి మహదేవపురం వెళ్లే ప్రధాన రోడ్డు రాంకీ అపార్ట్‌మెంట్స్ మూల మలుపుల వద్ద అధికారులు స్పీడ్ బ్రేకర్లను, రోడ్డు మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేయాలి. మూల మలుపులను విస్తరిస్తే నివారణ సాధ్యమవుతుంది. అలాగే రాత్రి సమయంలో ద్విచక్రవాహనాలు, భారీ వాహనాలు వేగంగా వస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పరిష్కారం చూపాలి.

\- చింతా సత్యనారాయణరెడ్డి, ప్రయాణికుడు

ప్రమాదకర ప్రాంతాలు

- గాజులరామారం డివిజన్ పరిధిలోని దేవేందర్‌నగర్ నుంచి గాజులరామారం గ్రామానికి వచ్చే ఎల్ఎన్ రెస్టారెంట్ సమీపంలో మూల మలుపు ప్రమాదకరంగా మారింది.
- శ్రీరాంనగర్ కాలనీ మూలమలుపు వద్ద వాహనదారుడు యూటర్న్ చేయబోయి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడంతో స్తంభం విరిగిపోయి తీగలు తెగిపడ్డాయి. ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.
- కైసర్‌నగర్ ప్రధాన రోడ్డులో ఉన్న మూల మలుపుల వద్ద అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇద్దరు వ్యక్తులు కూడా మృతి చెందినట్టు స్థానికులు తెలుపుతున్నారు.
- మహదేవపురం చౌరస్తా నుంచి దుండిగల్ వెళ్లే ప్రధాన రోడ్డులో మహదేవపురం గడ్డను ఎక్కే క్రమంలో టిప్పర్ పైనుంచి రాయి వెనుక వస్తున్న ద్విచక్ర వాహనదారుడిపై పడటంతో అతడు ఆస్పత్రి పాలయ్యాడు.
- దేవేందర్‌నగర్ డబుల్ బెడ్రూం ఇండ్ల సమీపంలో ఓ టిప్పర్ వేగంగా వచ్చి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.
- చింతల్ డివిజన్ పరిధి ఎస్ఎల్బీనగర్‌లోని హనుమాన్ దేవాలయం, బాలయ్య హోటల్ సమీపంలో మూల మలుపులు ప్రమాకరంగా ఉన్నాయి. రోడ్డుపైనే స్తంభాలు ఏర్పాటు చేశారు.
- సంజయ్‌గాంధీనగర్ ఇంటి నంబర్. 8-220 వద్ద రోడ్డుపై ఉన్న స్తంభంతో ప్రమాదం జరిగే అవకాశముంది.

కేపీహెచ్‌బీలో కారు బీభత్సం

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో కారు బీభత్సం సృష్టించింది. పటాన్‌చెరుకు చెందిన ఐదుగురు కూకట్‌పల్లి నుంచి పటాన్‌చెరు వెళ్తున్నారు. బుధవారం రాత్రి 11:30 గంటల సమయంలో ఓ కారు అతి వేగంగా వచ్చి కేపీహెచ్‌బీ మెట్రోస్టేషన్ పిల్లర్ నంబర్ 751ను ఢీకొట్టారు. అంతటితో ఆగకుండా ముందు వెళ్తున్న మరో కారును కూడా ఢీకొట్టడంతో ఆ కారు కూడా దెబ్బతింది. కాగా, కారులోని ఉన్న వ్యక్తులు గాయపడడంతో స్థానికులు చికిత్స నిమిత్తం పటాన్‌చెరు సమీపంలోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. కేపీహెచ్‌బీ పెట్రోలింగ్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రాథమిక వివరాల మేరకు కేసు నమోదు చేసుకున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమై ఉంటుందని ఎస్ఐ లింగం తెలిపారు. కారు నంబర్ టీఎస్ 15 ఎఫ్ఎఫ్ 7542గా గుర్తించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మారేడుపల్లి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఓ ముఠాను మారేడుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. సీఐ ఎస్ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ మారేడుపల్లిలోని ఎరుకల బస్తీ వద్ద ఓ ఆలయం సమీపంలో బుధవారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న మారేడుపల్లి పోలీసుల బృందం అక్కడికి వెళ్లి 15 మంది పేకాటరాయుళ్లను అదుపులో తీసుకుని వారి నుంచి 52,600 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో..

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): పేకాట ఆడుతున్న జూదగాళ్లను గురువారం తెల్లవారు జామున అరెస్ట్ చేసిన ఘటన మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పరశురామ్ తెలిపిన వివరాల ప్రకారం... శివరాత్రి రోజు అర్ధరాత్రి కళాసీగూడ రాజా ముదలియార్ స్ట్రీట్‌లోని ఓ ఇంటిపై పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్సై పరదేవీ జాన్ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి తన సిబ్బందితో కలిసి ఆ ఇంటిపై దాడి చేసి జూదగాళ్లను పట్టుకుని వారి నుంచి రూ.20,030నగదును, ప్లేయింగ్ కార్డ్స్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేశారు.


యువకుడి అదృశ్యం



ఎం.విక్రమ్

బౌద్ధనగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం... వారసిగూడ బ్రాహ్మణ బస్తీకి చెందిన ఎం.విక్రమ్(27) డిగ్రీ వరకు చదివి ఖాళీగా ఉంటున్నాడు. ఈ నెల మూడో తేదీన 12:30 నిమిషాలకు విక్రమ్ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ రావటంతో అతని కోసం కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో తండ్రి ఎం.శంకర్ బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అదృశ్యమై.. చెరువులో శవమయ్యాడు



విజయ్‌భాస్కర్ (ఫైల్)

గాజులరామారం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : అదృశ్యమైన వ్యక్తి చెరువులో శవమై కనిపించాడు. సూరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూరారంకు చెందిన డాక్టర్ విజయ్‌భాస్కర్(62) ఈ నెల 25న ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లాడు. కుటుంబ సభ్యులు అదే రోజు సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతడు గురువారం కట్టమైసమ్మ చెరువులో శవమై తేలాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉంది. పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో అదృశ్యమైన వైద్యుడి కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు చెరువు కట్ట వద్దకు వచ్చి చూడగా విజయ్‌భాస్కర్‌ను గుర్తు పట్టారు. దీంతో పోలీసులు విజయ్‌భాస్కర్ మృతికి గత కారణాలను కుంబ సభ్యులను అడుగగా ఆర్థిక ఇబ్బందులతో మృతి చెంది ఉండవచ్చునని పోలీసులకు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

వేర్వేరు ప్రాంతాల్లో రైలు ఢీకొని ఇద్దరి మృతి

బర్కత్‌పురా, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మృతి చెందారు. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగూడ, యాకుత్‌పురా రైల్వే స్టేషన్ల నడుమ 60 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది .ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో సంఘటనలో ఫలక్‌నుమా శివరాంపల్లి రైల్వేస్టేషన్లో నడుమ 50 ఏళ్ల వయసు కల గుర్తుతెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ రెండు సంఘటనలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.23, బెండకాయ రూ.40, పచ్చిమిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.20, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.40, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.35, క్యారెట్ రూ.20, గోబి పువ్వు రూ.20, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.50, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.18, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.21, కీర రూ.18, దోసకాయ రూ.28, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.15, కంద రూ.65, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.36, మామిడి కాయ రూ.15-20, అరటి కాయ రూ.8-9, చామగడ్డ రూ.43, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.55, గుమ్మడికాయ రూ.35, నిమ్మకాయలు రూ.40-50, మునగ కాయలు రూ.08-10, పచ్చిబఠాణి రూ.35, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.180, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.160, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.75, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



బోనాల ఆహ్వానాన్ని పత్రాన్ని శ్రీశైలంగౌడ్‌కు అందజేస్తున్న కమిటీ సభ్యులు

పెద్దమ్మతల్లి బోనాలకు ఆహ్వానం

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ శ్రీశ్రీ పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌కు ఆలయ బోనాల కమిటీ సభ్యులు గురువారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో కలసి ఆహ్వానాన్ని అందజేశారు. కార్యక్రమంలో పెద్దమ్మతల్లి ఆలయ ఫౌండర్ చినంగి వెంకటేశం ముదిరాజ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు తలారి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు చెల్కల లక్ష్మణ్ ముదిరాజ్, కార్యదర్శి దొంతి మహేష్ ముదిరాజ్, సభ్యులు ఎస్.వెంకటేశం, మల్లేష్, ఉప్పరి కృష్ణ, నాగరాజ్, నరేంద్రబాబు పాల్గొన్నారు.

లీకేజీలకు మరమ్మతులు చేయాలి

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): వేసవికాలం, అందునా తాగునీటి ఎద్దడి. తాగునీరు లీకేజీల కారణంగా రోడ్డు పాలవుతోంది. ఈ విషయాన్ని జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా తూతూ మంత్రంగా మరమ్మతులు నిర్వహిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కార మార్గం చూపడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. గాజులరామారం ప్రధాన రహదారిలోని సంజయ్‌గాంధీనగర్ ఏడుగుళ్లకు వెళ్ళే రోడ్డులో లీకేజీ కారణంగా తాగునీరు వృథాగా పోతోంది. సంబంధిత అధికారులు లీకేజీకి తక్షణమే మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డు పొడవునా వృథాగా పోతున్న తాగునీరు



కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసిన రాజీవ్ గృహకల్ప మైనార్టీ సోదరులు

మసీదుల అభివృద్ధికి కృషి చేస్తా

● కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మసీదుల అభివృద్ధికి కృషి చేస్తానని మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. రాజీవ్ గృహకల్పకు చెందిన మైనార్టీ సోదరులు మార్చి 1న రంజాన్ పండుగ మొదలవుతున్న సందర్భంగా ఆయనను కలిసి మసీదులను అభివృద్ధి పరచాలని కోరారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ మైనార్టీ అధ్యక్షులు అంజాద్, రాజీవ్ గృహకల్ప మైనార్టీ సోదరులున్నారు.



బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి

షాపూర్‌నగర్ నుంచి జగద్గిరిగుట్టకు వెళ్లే దారిలో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో రాకపోకలు సాగిస్తున్న సమయంలో దుమ్ము, ధూళి ఎగిసిపడుతుండటంతో వాహనదారులు ఇబ్బంబదులు పడుతున్నారు. బిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

\- జీడిమెట్ల (ఆంధ్రజ్యోతి)



సన్మానం

శివరాత్రిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ గ్రామంలోని పాత శివాలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న మాజీ డీసీసీ అధ్యక్షులు కెఎం ప్రతాప్ గౌడ్‌ను సన్మానించిన కమిటీ సభ్యులు

\- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)

అవగాహన పెరగాలి

రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ నుంచి ప్రధాన రహదారికి వెళ్లే దారిలో చెత్త పేరుకుపోయింది. ప్లాస్టిక్ కవర్లతో పడవేసిన చెత్త, కూరగాయలను ఆవులు తిని అనారోగ్యానికి గురవడమే కాకుండా మృత్యువాత పడుతున్నాయి. చెత్తను వేయకుండా అధికారులు చెత్త బుట్టలను పంపిణీ చేసినా ప్రజల్లో మార్పు కనిపించక పోగా, చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయడంతో వాటిని తిన్న మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి.

\- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డిబండ సబ్‌స్టేషన్‌లోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ ఉండదని ఏఈ జ్ఞానేశ్వర్ ఒక ప్రటనలో తెలిపారు. వైష్ణవి ఎన్‌క్లేవ్ ఫీడర్‌లోని వైష్ణవి ఎన్‌క్లేవ్ వానమ్స్ స్క్వేర్, కల్యాణ్ కన్‌స్ట్రక్షన్స్, హర్ష ఆస్పత్రి ప్రాంతం, డిమార్టు వెనుక, జేజీబాబు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలన్నారు.

షాపూర్‌నగర్‌లో

షాపూర్‌నగర్‌లోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 వరకు శుక్రవారం విద్యుత్ ఉండదని ఏఈ కృష్ణ తెలిపారు.



ఎన్ఎల్‌బీనగర్ బాలయ్య హోటల్ వద్ద ప్రమాదకర మూలమలుపుతోపాటు రోడ్డుపై ఉన్న స్తంభం



దేవేందర్‌నగర్ నుంచి గాజులరామారంకు వెళ్లే దారిలో ప్రమాదకర మూల మలుపు

మూల మలుపులు.. పొంచి ఉన్న ప్రమాదం

రోడ్ల మధ్యనే విద్యుత్ స్తంభాలు

చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫలం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్ల మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై విద్యుత్ స్తంభాలు వాహనదారులను ప్రమాదాలకు పిలుస్తున్నట్లుగా ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న జనాభాకు అనుగుణంగా వేసిన రోడ్లు ప్రస్తుతం సరిపోకపోవడంతో ఇక్కడ నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు కారణం మూల మలుపులు, ఎత్తు పల్లాల రోడ్లు, రోడ్లపై ఉన్న గుంతలు, విద్యుత్ స్తంభాలే అని చెప్పుకోవచ్చు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేసే అధికారులు నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.



గాజులరామారం నుంచి షాపూర్‌నగర్ రోడ్డులో ప్రమాదకరంగా స్తంభం

పరిష్కారం చూపాలి

గాజులరామారం నుంచి మహదేవపురం వెళ్లే ప్రధాన రోడ్డు రాంకీ అపార్ట్‌మెంట్స్ మూల మలుపుల వద్ద అధికారులు స్పీడ్ బ్రేకర్లను, రోడ్డు మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేయాలి. మూల మలుపులను విస్తరిస్తే నివారణ సాధ్యమవుతుంది. అలాగే రాత్రి సమయంలో ద్విచక్రవాహనాలు, భారీ వాహనాలు వేగంగా వస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పరిష్కారం చూపాలి.



\- చింతా సత్యనారాయణరెడ్డి, ప్రయాణికుడు

ప్రమాదకర ప్రాంతాలు

- గాజులరామారం డివిజన్ పరిధిలోని దేవేందర్‌నగర్ నుంచి గాజులరామారం గ్రామానికి వచ్చే ఎల్ఎస్ రెస్టారెంట్ సమీపంలో మూల మలుపు ప్రమాదకరంగా మారింది.
- శ్రీరాంనగర్ కాలనీ మూలమలుపు వద్ద వాహనదారుడు యూటర్న్ చేయబోయి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడంతో స్తంభం విరిగిపోయి తీగలు తెగి పడ్డాయి. ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.
- కైసర్‌నగర్ ప్రధాన రోడ్డులో ఉన్న మూల మలుపుల వద్ద అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇద్దరు వ్యక్తులు కూడా మృతి చెందినట్టు స్థానికులు తెలుపుతున్నారు.
- మహదేవపురం చౌరస్తా నుంచి దుండిగల్ వెళ్లే ప్రధాన రోడ్డులో మహదేవపురం గడ్డను ఎక్కే క్రమంలో టిప్పర్ పైనుంచి రాయి వెనుక వస్తున్న ద్విచక్ర వాహనదారుడిపై పడటంతో అతడు ఆస్పత్రి పాలయ్యాడు.
- దేవేందర్‌నగర్ డబుల్ బెడ్రూం ఇండ్ల సమీపంలో ఓ టిప్పర్ వేగంగా వచ్చి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.
- చింతల్ డివిజన్ పరిధి ఎన్ఎల్బీనగర్‌లోని హనుమాన్ దేవాలయం, బాలయ్య హోటల్ సమీపంలో మూల మలుపులు ప్రమాకరంగా ఉన్నాయి. రోడ్డుపైనే స్తంభాలు ఏర్పాటు చేశారు.
- సంజయ్‌గాంధీనగర్ ఇంటి నంబర్. 8-220 వద్ద రోడ్డుపై ఉన్న స్తంభంతో ప్రమాదం జరిగే అవకాశముంది.



స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

వైభవంగా కల్యాణ మహోత్సవం

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల గ్రామంలోని మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం కనుల పండుగగా వేద పండితుల మధ్య ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు జీడిమెట్ల గ్రామం చుట్టూ ఉన్న స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఆలయంలో ఉదయం జరిగిన పూజా కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, అధ్యక్షులు జీతయ్య, ప్రధాన కార్యదర్శి జి.బాలప్ప, ఆంజనేయులు, బాల మల్లేష్, వెంకటేష్, ఎల్లప్ప, శ్రావణ్, సందీప్‌గౌడ్, భక్తులు పాల్గొన్నారు.



అంజన్న కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

ఉద్యమకారుడు దరువు అంజన్నకు పరామర్శ

దుండిగల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న మాతృమూర్తి కమ్మరి లలితమ్మ పరమపదించింది. ఈ విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ గురువారం ఆయన స్వగృహంలో అంజన్నను పరామర్శించి, సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఐజేయూ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్, అంజన్న కుటుంబ సభ్యులు ఉన్నారు.





జగద్గిరిగుట్ట చివరి బస్టాప్‌లో ట్రాఫిక్ సమస్య

పద్మవ్యూహం.. జగద్గిరిగుట్ట చివరి బస్టాప్

● నడిరోడ్డులో ఆటోల తిష్ట ● పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

జీడిమెట్ల, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. ఇక్కడ అడుగు తీసి అడుగు పెట్టాలంటే నరకం చూడాల్సి వస్తుంది. నడిరోడ్డుపైనే వ్యాపార కేంద్రాలు, వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ఆటోలు నడిరోడ్డుపైన నిలుపుతున్నారు. వీరిని ఎవరైనా ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారు. అలాగే వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సులు మలుపు తిరగాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జగద్గిరిగుట్ట పోలీసులకు ఈ సమస్య పట్టదు. దుకాణదారుల నుంచి నెలవారీ మామూళ్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు ఏమాత్రం దుకాణాలు తొలగించడానికి చర్యలు తీసుకోరు. కనీసం ట్రాఫిక్ నియంత్రణకు కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని జగద్గిరిగుట్టలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో రైలు ఢీకొని ఇద్దరి మృతి

బర్కత్‌పుర, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మృతి చెందారు. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగూడ, యాకుత్‌పురా రైల్వే స్టేషన్ల నడుమ 60 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది .ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో సంఘటనలో ఫలక్‌నుమా శివరాంపల్లి రైల్వేస్టేషన్ల నడుమ 50 ఏళ్ల వయసు కల గుర్తుతెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ రెండు సంఘటనలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు

పేకాట ఆడుతున్న ఏడుగురి అరెస్ట్

రాంగోపాల్‌పేట్: పేకాట ఆడుతున్న జూదగాళ్లను గురువారం తెల్లవారు జామున అరెస్ట్ చేసిన ఘటన మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పరశురామ్ తెలిపిన వివరాల ప్రకారం... శివరాత్రి రోజు అర్ధరాత్రి కళాసీగూడ రాజా ముదలియార్ స్ట్రీట్‌లోని ఓ ఇంటిపై ఏడుగురు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం ఎస్సై పరదేవీ జాన్ అందుకున్నారు. ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి సిబ్బందితో కలిసి ఆ ఇంటిపై దాడిచేశారు. ఏడుగురు జూదగాళ్లను పట్టుకుని వారి నుంచి రూ.20,030 నగదును, ప్లేయింగ్ కార్డ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. సెక్షన్ 9(ఐ) టీఎస్ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేశారు.

యువకుడి అదృశ్యం

బౌద్ధనగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుండి వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. వారాసిగూడ బ్రాహ్మణబస్తీకి చెందిన ఎం.విక్రమ్(27) డిగ్రీ చదివి ఖాళీగా ఉంటున్నాడు. ఈనెల మూడో తేదీన 12:30 గంటలకు విక్రమ్ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ రావటంతో అతని కోసం కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు తండ్రి ఎం.శంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఎం.విక్రమ్ (ఫైల్)



బిల్లు కలెక్టర్ ద్వారా బిల్లులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర నాయక్

సకాలంలో పన్నులు చెల్లించాలి

దుండిగల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీలో ఆస్తిపన్ను వసూళ్ల విషయంలో కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా గురువారం అన్ని వార్డుల్లో ఆస్తి పన్ను వసూళ్ల పనితీరును పరిశీలించారు. ప్రధానంగా పెండింగ్ బకాయిలు చెల్లించేవిధంగా నిబంధనలను కఠినతరం చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. అదేవిధంగా అన్ అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ ప్రాపర్టీలు ఏమైనా ఉంటే గుర్తించి, పన్నులు విధించాలని సిబ్బందిని ఆదేశించారు. గృహ యజమానదారులందరూ ఆస్తి పన్నులు చెల్లించి, మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అదేవిధంగా వ్యాపార సముదాయాలు, కిరాణా షాపులు, హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వారు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో రెవెన్యూ ఆఫీసర్ ప్రభాకర్, బిల్లు కలెక్టర్ ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ ఎ.చంద్రమోహన్

అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కొంపల్లి పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ ఎ.చంద్రమోహన్ అన్నారు. గురువారం కార్యాలయంలో ఆయన అన్ని శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య, ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, ఎల్ఆర్ఎస్ సర్వే, ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు, అన్-అస్సెస్డ్ అండర్ అస్సెస్డ్ ప్రాపర్టీ ట్యాక్స్‌లపై కమిషనర్ కృష్ణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్‌కు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ ఆర్.నరేష్, మేనేజర్ వెంకటేశం, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



పార్కులో పిల్లలు ఆడుకుంటున్న ప్రాంతంలో సంచరిస్తున్న కుక్కలు


ఆదమరిస్తే అంతే

● పార్కులో పిల్లల ఆట.. పక్కనే సంచరిస్తున్న కుక్కలు

నిజాంపేట్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్, నిజాంపేట్ గ్రామ పరిధి, శ్రీనివాసనగర్‌లో ఉన్న పార్కులో కుక్కల బెడద తీవ్రమైంది. పార్కులో చిన్నారులు ఆడుకుంటూ ఉండగా, మరో పక్క కుక్కలు సంచరిస్తున్నాయి. చిన్నారులు ఏమాత్రం ఆదమరిచినా, కుక్కలు దాడి చేసే ప్రమాదం పొంచి ఉంది. ఈ విష యమై జాగ్రత్త పడటంతో పాటు, అధికారులు కుక్కల బెడద నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

అదృశ్యమై.. చెరువులో శవమయ్యాడు

గాజులరామారం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : అదృశ్యమైన వ్యక్తి చెరువులో శవమై కనిపించాడు. సూరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూరారంకు చెందిన డాక్టర్ విజయ్‌భాస్కర్(62) ఈ నెల 25న ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లాడు. కుటుంబ సభ్యులు అదే రోజు సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతడు గురువారం కట్టమైసమ్మ చెరువులో శవమై తేలాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉంది. పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో అదృశ్యమైన వైద్యుడి కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు చెరువు కట్ట వద్దకు వచ్చి చూడగా విజయ్‌భాస్కర్‌ను గుర్తు పట్టారు. దీంతో పోలీసులు విజయ్‌భాస్కర్ మృతికి గత కారణాలను కుంబ సభ్యులను అడుగగా ఆర్థిక ఇబ్బందులతో మృతి చెంది ఉండవచ్చునని పోలీసులకు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.



విజయ్‌భాస్కర్ (ఫైల్)

ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు

జీడిమెట్ల/కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో శివరాత్రిని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక కార్యక్రమాలను దేవాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. అలాగే జగద్గిరిగుట్టలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో వెలిసిన మల్లికార్జునస్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు చేపట్టారు. గాజులరామారంలోని నల్లగుట్టపై వెలిసిన శ్రీభ్రమారంబ మల్లికార్జునస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉమామహేశ్వర ఆలయంలో

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సూరారం ఉమామహేశ్వర ఆలయానికి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ పాల్గొన్నారు. అన్నప్రసాదంలో సుమారు పదివేలమంది భక్తులు పాల్గొన్నారు. శివరాత్రిని పురస్కరించుకొని బుధవారం రాత్రి చిన్నారులు చేసిన నృత్యాలు భక్తులను అలరించాయి.



నిజాంపేట్, రాజీవ్ గృహకల్పలో..

నిజాంపేట్, రాజీవ్ గృహకల్ప ఉమామహేశ్వరాలయంలో జరిగిన పూజల్లో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి పాల్గొని, అనంతరం అన్నదానం చేశారు.



నిజాంపేట్, ఎన్టీఆర్‌నగర్‌లో..

మహాశివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్ష అనంతరం ఎన్టీఆర్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగులు శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ఫతేనగర్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి సందర్భంగా పూజలు నిర్వహించి జాగరణలో ఉత్సాహంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని కార్పొరేటర్ సతీష్‌గౌడ్ అన్నారు. కార్పొరేటర్ సౌజన్యంతో యువ నాయకుడు ఉదయ్‌ముదిరాజ్ నేతృత్వంలో భగత్‌సింగ్ పార్కులో బుధవారం రాత్రి ఈ పోటీలను నిర్వహించారు. విన్నర్‌గా ఇందిరాగాంధీపురం అక్రం టీం, రన్నర్‌గా నిలిచి న పవన్ టీంలకు కార్పొరేటర్ జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. యువత ప్రతిభను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సాయినాథ్‌గౌడ్, తేజ, గట్ల శేఖర్, రోహిత్, బిజ్జు పాల్గొన్నారు.



విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్


హెచ్‌సీయూ మెయిన్‌గేటు వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం

టీఎస్-ఈ పాస్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

రాయదుర్గం, ఫిబ్రవరి27(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద గురువారం హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్ విద్యార్థులు టీఎస్-ఈపాస్ స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని ఆందోళన చేశారు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తూ టీఎస్-ఈపాస్ స్కాలషిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.


కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో న్యూ ప్రశాంత్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

న్యూ ప్రశాంత్‌నగర్ అభివృద్ధికి కృషి

మియాపూర్, ఫిబ్రవరి27 (ఆంధ్రజ్యోతి): న్యూ ప్రశాంత్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నుకోబడిన అసోసియేషన్ గురువారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కలిసింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులను కార్పొరేటర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలో ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, కాలనీ అభివృద్ధికి సహకరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, సభ్యులు రవీందర్‌రెడ్డి, రంగారావు, సుధాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, విక్రమ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న సంస్థ సభ్యులు

రాయదుర్గంలో రక్తదాన శిబిరం

రాయదుర్గం, ఫిబ్రవరి27 (ఆంధ్రజ్యోతి): రోటరీక్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ మొయినాబాద్ ఆధ్వర్యంలో రాయదుర్గంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రాయదుర్గంలోని కేపీఎంజీ సంస్థలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదాతల నుంచి 73 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ మొయినాబాద్ అసిస్టెంట్ గవర్నర్ ఆఫ్ రోటరీ హమీత్ ఆర్య, కేపీఎల్‌జీ సంస్థ ప్రతినిధులు రాఘవేంద్రతో పాటు 73మంది సంస్థ సభ్యులు రక్తదానం చేశారు. కార్యకమంలో డింపుల్ అగర్వాల్, చిరంజీవ్, ఉదయ్‌బలాని పాల్గొన్నారు.

పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి


సీఐ నర్సింహరాజు

బాలానగర్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల్లో చిన్న పిల్లల కిడ్నాప్ ఘటనలను చూసి తల్లి తండ్రులు చిన్న పిల్లల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహరాజు తల్లి తండ్రులకు సూచించారు. ఇటీవల గుజరాత్‌కు చెందిన ఓ ముఠా (11మంది) పిల్లలను హైదరాబాద్‌లో పిల్లలు లేని తల్లితండ్రులకు విక్రయించేందుకు వచ్చిన ముఠాను పోలీసులు ఛేదించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తాజాగా ఇలాంటి సంఘటన సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా వెలుగు చూసిందని, పోలీసుల అప్రమత్తతతో కేసును ఛేదించగలిగినట్టు ఆయన స్పష్టం చేశారు. బాలానగర్, ఫతేనగర్, రంగారెడ్డినగర్ తదితర పారిశ్రామిక వాడల్లో బతుకు దెరువు కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి నిరుపేదలు ఉన్నారన్నారు. వారంతా తమ పిల్లలను ఇళ్ల వద్ద వదిలి పనుల కోసం వెళ్తుంటారని ఇప్పటి నుంచి పనులకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా పక్కవారికి గానీ బంధువులకు గానీ అప్పగించి వెళ్లాలని సీఐ సూచించారు. బస్టాండ్లు, పార్కులు, సినిమా థియేటర్లు వంటి జనసంచారం ఎక్కువగా ఉండే పబ్లిక్ ప్లేసుల్లో ముఠాలు కాపుకాసి ఒంటరిగా ఉండే చిన్న పిల్లలను టార్గెట్ చేస్తుంటాయని వారిపై కన్నేసి ఉంచాలని హెచ్చరించారు. ముఖ్యంగా జనసంచారం ఎక్కువగా ఉండే పబ్లిక్ ప్లేసుల్లో అపరిచిత వ్యక్తులకు పిల్లలను చూస్తూ ఉండమని అప్పగించవద్దన్నారు. బస్తీలు, స్కూలు, మార్కెట్ పరిసరాలు, బస్టాపులు, ఆలయాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు.

ఇక.. రయ్ రయ్


భెల్ చౌరస్తాలో పూర్తయిన ఫ్లైఓవర్ బ్రిడ్జి

- ప్రారంభం కానున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు
- తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

చందానగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి 65 బీహెచ్‌ఈఎల్ చౌరస్తావద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి మార్చి నెలలో ప్రారంభానికి సిద్ధం కాబోతుంది. దీంతో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ప్రస్తుతం సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. దీంతో ఉదయం సాయంత్రం సమయాల్లో పాఠశాలలకు, కార్యాలయాలకు వెళ్లేవారు ఎక్కువగా ఉండడంతో మరింత ట్రాఫిక్ జాం అవుతోంది. సంగారెడ్డి, సదాశివపేట్, పటాన్‌చెరు, నారాయణపేట్, అమీన్‌పూర్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యల్లో రాకపోకలు సాగిస్తుంటారు. అయితే భెల్ చౌరస్తా వద్ద మియాపూర్ నుంచి వచ్చే మెహిదీపట్నం నుంచి వచ్చే వాహనాలు అధికంగా ఉండడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ప్రస్తుతం ఈ చౌరస్తాలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. మార్చి రెండు, మూడు వారాల్లో ప్రారంభానికి సిద్ధం చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి.

బ్రిడ్జి నిర్మాణం ఇలా..

భెల్ చౌరస్తాలో సుమారుగా రూ.170 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు 2022 మార్చి 22న ప్రారంభించారు. 1650 మీటర్ల పొడవు, 24 మీ. వెడల్పుతో ఒకేసారి మూడు వాహనాలు వెళ్లేందుకు బ్రిడ్జి నిర్మించారు. రోడ్డుపైన బీటీరోడ్డు లెన్స్ కూడా వేయడం పూర్తయింది. బ్రిడ్జికి ఇరువైపులా విద్యుత్ సంస్థలను అమర్చి తీగలను కూడా ఏర్పాటు చేశారు.

చేయాల్సిన పనులు..

ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా సర్వీస్ రోడ్డు 24 మీటర్లు నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. పాదచారుల కోసం ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నారు. అంతేకాకుండా రోడ్డు సేఫ్టింగ్, పెయింటింగ్, డైరెక్షన్ బోర్డుల అమరిక తదితర పనులు చేయాల్సి ఉంది. ఈ నిర్మాణ పనులు మరో రెండు వారాల్లో పూర్తవుతాయని అధికారులు అంటున్నారు.

ట్రాఫిక్ సమస్య తీరుతది

గతంలో భెల్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. అరకిలో మీటరు దాటాలంటేనే 30 నిమిషాల సమయం పట్టేది. ఉదయం సాయంత్రం వేళల్లో మరింత సమయం పట్టేది. బ్రిడ్జి పనులు పూర్తయితే ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి.

- వెనిగళ్ల రాధాకృష్ణ, చందానగర్

సంతోషంగా ఉంది..



రెండు సంవత్సరాల నుంచి ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు రాత్రీ పగలు తేడా లేకుండా చురుకుగా కొనసాగుతున్నాయి. ఏడాది నుంచి తీవ్ర ఇబ్బందులు పడ్డాం. ఒకవైపు ట్రాఫిక్ సమస్య, మరోవైపు దుమ్ముధూళితో సతమతమవుతున్నాం. నిర్మాణ పనులు ముగింపు దశకు రావడంతో ఆనందం కలుగుతుంది.

- జనార్దన్, చందానగర్

15 రోజుల్లో అన్ని పనులు పూర్తిచేస్తాం



భెల్ చౌరస్తాలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నాణ్యతతోపాటు పనులు చురుకుగా ముందుకు సాగుతున్నాయి. మరో 15 రోజుల్లో అన్ని హంగులతో బ్రిడ్జి తయారవుతుంది.

- రాధాకృష్ణ, డీఈ జాతీయ రహదారులు

కొత్తకుంట చెరువుకు కొత్తకళ

- సుందరీకరణతో తాగునీటి చెరువుగా కొత్తకుంట
- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



పనులు పూర్తయిన తర్వాత ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, ఐటీ సంస్థ ప్రతినిధులు, కొత్తకుంట చెరువు

మియాపూర్, ఫిబ్రవరి27 (ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట డివిజన్ కొత్తకుంట చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా జీహెచ్‌ఎంసీ జెన్‌ప్యాక్ట్, యునైటెడ్‌వే హైదరాబాద్ ఊటీ కంపెనీ సీఎస్‌ఆర్ ఫండ్స్ ద్వారా చేపట్టిన సుందరీకరణ పనులు చేపట్టారు. ఆ పనులు పూర్తికావడంతో గురువారం కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, ఐటీ సంస్థ ప్రతినిధులతో కలిసి చెరువును ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, సంస్థ ప్రతినిధులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్ల సమస్య నేటితో తీరుతుందని మురికి కూపంలాంటి చెరువును స్వచ్ఛమైన తాగునీటితో నింపడం జరిగిందన్నారు. చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని వాటిని కాపాడుకుంటే అవి మనలని కాపడతాయన్నారు. బెంగళూరులో నీటితీవ్రత ఎలా ఉందో అందరికి తెలిసిన విషయమన్నారు. నీటి ఎద్దడి రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా నీటి వనరులను కాపాడుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

శివాలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

గచ్చిబౌలి, ఫిబ్రవరి27 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ శివాలయం, ఓల్డ్ హఫీజ్‌పేట శివాలయాల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పరమశివునికి అభిషేకం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ, ఆ శివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

ఏకాంబరేశ్వరస్వామి ఆలయంలో...

హైదర్‌నగర్, ఫిబ్రవరి27 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ లోని కంచి కామకోటి పీఠం శ్రీ కామాక్షి సమేత ఏకాంబరేశ్వరస్వామి దేవాలయంలో శివాలయం చైర్మన్ రమణతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి పరమేశ్వరునికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అభిషేకం చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినం అతి పవిత్రదినం శివుడికి అత్యంత ఇష్టమైన రోజు అని, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహాశివున్ని కొలిచే పర్వదినం ఇది అని అన్నారు.

కమనీయం.. నీలకంఠుడి కల్యాణం

నేటితో ముగియనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



యోగేశ్వర ఆలయం మహామండపంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం, బీహెచ్‌ఈఎల్ కాలనీ పురవీధుల్లో ఊరేగింపుకు సిద్ధమైన రథం

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ కాలనీలోగల యోగేశ్వరస్వామి దేవస్థానంలో అట్టహాసంగా జరుగుతున్న మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా గురువారం యోగేశ్వర ఆలయంలో విశేషపూజలు నిర్వహించారు. లింగోద్భవకాలంలో యోగేశ్వర కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఉదయం నిత్యపూజలు, పంచసూక్త-మన్యూసూక్త హోమం, నిత్య హోమం, మూల విగ్రహాలకు అభిషేకాలు జరిగాయి. సుగంధపుష్పాలతో అలంకరించిన రథంపై ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి కాలనీలోని పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం నందివాహనంపై శివపార్వతుల విగ్రహాలను అమర్చి ఆలయ వీధుల్లో ఊరేగించారు. శుక్రవారం జరిగే ఉత్సవాలు, కోనేరు త్రిశూల స్నానం, పూర్ణాహుతి, వేద ఆశీర్వచనంతో ఉత్సవాలు ముగుస్తాయి.

రామాలయంలో..

భెల్ ఎంఐజీకాలనీలో గల రామాలయంలో ఉత్సవాల్లో భాగంగా గురువారం తెల్లవారుజామున మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రనామార్చనలు, అభిషేకాలు జరిగాయి. నిత్యపూజలతో పాటు విశేష హోమాలు, అర్చనలు జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


విశ్వకర్మ ఆలయంలో గోవింద మాంబా సమేత స్వామి కల్యాణం

కనుల పండువగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శ్రీవిరాట్ విశ్వకర్మ దేవాలయంలో గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం కనుల పండువగా సాగింది. విశ్వకర్మ దేవాలయ ఆవరణలో గల కామాక్షి అమ్మవారి ఆలయం, వీరబ్రహ్మేంద్రస్వామి అంతరాలయాల్లో నిత్యపూజలతో పాటు విశేష హోమాలు, అభిషేకాలు జరిగాయి. స్వామివారి మహామండపంలో ఏర్పాటు చేసిన పీఠంపై దివ్య కల్యాణం జరుగగా, దేవాలయ కార్యదర్శి మాయబ్రహ్మం ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి.

శేరిలింగంపల్లి డిగ్రీ కాలేజీలో రేపు మెగా జాబ్ మేళా

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శనివారం నిర్మాణ్ ఆర్గనైజేషన్ సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ ఎ.కవిత తెలిపారు. మేళాలో 10కిపైగా ప్రముఖ ఫార్మా పరిశ్రమలు, ఐటీ సంస్థలు, ఇతర పరిశ్రమలు పాల్గొంటాయన్నారు.ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, ఎంటెక్, పీజీ, ఎంఫార్మసీ విద్యార్హతలు కలిగి 18 నుండి 35 ఏళ్ల వయసు కలిగిన యువతీ యువకులు జాబ్‌మేళాకు హాజరు కావచ్చని తెలిపారు. వివరాలకు 91540 84725, 9963868668కు సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్,ఫిబ్రవరి27(ఆంధ్రజ్యోతి): భవానీపురం 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. భవానీపురం, రెడ్డికాలనీ, వీకర్‌సెక్షన్‌కాలనీ, శంకర్‌నగర్‌లో విద్యుత్ సరఫరా ఉండదు. అదేవిధంగా సురక్షా ఫీడర్ పరిధిలో విద్యానగర్, సురక్షాఎన్‌క్లేవ్, రాజేందర్‌రెడ్డి నగర్, సత్యఎన్‌క్లేవ్, శుభోదయకాలనీ, అపర్ణ హెచ్‌టీ సర్వీస్‌లో విద్యుత్ ఉండదు.

మదీనగూడ సబ్‌స్టేషన్ పరిధిలో...

మదీనగూడ సబ్‌స్టేషన్ పరిధిలోని ఉదయం 11నుంచి 3గంటల వరకు మదీనగూడ, కృషినగర్, ఎంఎనగర్, స్టాలిన్‌నగర్, ప్రశాంత్‌నగర్, జనప్రియ వెస్ట్‌సిటీ, టీకే ఎన్‌క్లేవ్‌లో విద్యుత్ ఉండదని ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే మాధవరం



కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): నిత్యం అధికారిక కార్యక్రమాల్లో ఉండే కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం కాసేపు విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ తొమ్మిదోఫేజ్‌లో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్‌ను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించారు. విద్యార్థుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే బౌలింగ్ చేశారు. విద్యార్థులు చదువుతో పాటు ఇష్టమైన క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, గౌరవరపు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్డు డేంజర్..!

- ప్రమాద భరితంగా నల్లగండ్ల ఫ్లైఓవర్ అప్రోచ్‌రోడ్డు
- ఇసుక లారీలు.. భారీ వాహనాల రాకపోకలతో ప్రాణసంకటం



నల్లగండ్ల ఫ్లైఓవర్ అప్రోచ్‌రోడ్డుపై వస్తున్న లారీలు.. వాహనాలు

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, ద్విచక్రవాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే నల్లగండ్ల ఫ్లైఓవర్ అప్రోచ్‌రోడ్ ప్రమాదభరితంగా మారింది. కనీసం 20 అడుగులుకూడా లేని ఈ రోడ్డుపై ఇసుకలారీలు, కార్గో బస్సులతో పాటు భారీ వాహనాలు, స్కూల్ బస్సుల రాకపోకలతో పాదచారులు, సైకిళ్లపై వెళ్లే వారు భయాందోళనకు గురవుతున్నారు. లింగంపల్లి నుంచి ఎంఐజీకాలనీ మీదుగా ఫ్లైఓవర్ వరకు రోడ్లన్నీ ఆక్రమణకు గురవడం, ఫుట్‌పాత్‌లు లేకపోవడంతో పాటు రోడ్డు కిరువైపులా చిన్న చిన్న వ్యాపార కేంద్రాలు వెలువడడంతో ప్రధాన రహదారి కుచించుకుపోయింది. ఫ్లైఓవర్‌కు ఆనుకుని ఉన్న రోడ్డు పక్కనే మూడు ప్రధాన పాఠశాలలు, నివాసాలు ఉండడంతో ఈ రహదారిపై వెళ్లాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. అప్రోచ్‌రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ట్రాఫిక్ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. పాఠశాలలకు వెళ్లే సమయంలో బస్సుల రాకపోకలతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా ఉదయం సమయాల్లో ఇసుక లారీలు, పాల వ్యాన్‌లు, ఉద్యోగులను తీసుకువెళ్లే బస్సులు అప్రోచ్‌రోడ్డుపై తిరుగుతుండడంతో కనీసం చిన్న వాహనం సైతం వాటికి ఎదురుగా వెళ్ల లేని పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డుపైకి భారీ వాహనాలు రాకుండా నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో పోలీస్‌లు విఫలమయ్యారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హెచ్చరిక బోర్డులు లేకపోవడం, భారీ వాహనాల రాకను నియంత్రించే గాడర్లు లేకపోవడంతో ఈ రహదారిపై యథేచ్ఛగా రాకపోకలు సాగుతున్నాయి.

ఆలయాభివృద్ధికి కృషి చేయండి


కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌ను కలిసిన ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మోతినగర్ పాండురంగానగర్‌లోని ప్రసన్న వెంకటేశ్వర ఆలయం కమిటీ సభ్యులు గురువారం కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్టు సభ్యులు తెలిపారు. ఆలయాభివృద్ధికి కృషి చేయాలని సూచించినట్టు చెప్పారు. శనివారం ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని బండి రమేష్‌ను ఆహ్వానించారు. అనంతరం కాలనీలో నెలకున్న నీటి సమస్యపై చర్చించారు. పాండురంగానగర్, మోతినగర్ కాలనీల్లో నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొపిశెట్టి రాఘవేందర్, సుధాకర్‌రెడ్డి, ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణరావు, బుచ్చయ్య, నరసింహులు, జనార్ధన్, మల్లికార్జున్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, అనుపమ పాల్గొన్నారు.

రంజాన్ క్యాలెండర్ ఆవిష్కరణ

బాలానగర్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): త్వరలో రానున్న రంజాన్ ఉపవాస దీక్షలు, ప్రార్థనలకు ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి అధికారులకు సూచించారు. గురువారం రంజాన్ పర్వదిన క్యాలెండర్‌ను పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, యాదగిరి, అస్లాం, తరుణ్, పర్వేజ్, అశోక్, ఎజాజ్, బాలరాజు, తమన్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా పూజలు నిర్వహించి జాగరణలో ఉత్సాహంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని కార్పొరేటర్ సతీష్‌గౌడ్ అన్నారు. కార్పొరేటర్ సౌజన్యంతో యువ నాయకుడు ఉదయ్ ముదిరాజ్ నేతృత్వంలో భగత్‌సింగ్ పార్కులో బుధవారం రాత్రి ఈ పోటీలను నిర్వహించారు. విన్నర్‌గా ఇందిరాగాంధీపురం అక్రం టీం, రన్నర్‌గా నిలిచిన పవన్ టీంలకు కార్పొరేటర్ జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. యువత ప్రతిభను మరింత పెంపొందించుకోవాలని సూచించారు.